

'గొల్లపూడి'కి గుర్రం జాషువా పురస్కారం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.సరోజినీ ప్రజా చైతన్య స్రవంతిల ద్వారా చేస్తున్న సామాజిక సాహితీ సేవలను గుర్తించి డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావుకు గుర్రం జాషువా స్మారక జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆకాశవాణి సంచాలకులు ఆకుల మల్లేశ్వరరావు, ఖాదర్ బాషా, శ్రీరామ్, కొండా సతీష్, కరులి వెంకటరమణ పాల్గొన్నారు. ప్రజా చైతన్య స్రవంతి సభ్యులు, సాహిత్య అభిమానులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావుకు అభినందనలు అందజేశారు.


గుర్రం జాషువా పురస్కారం అందుకుంటున్న తిరుపతిరావు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

ప్రజాశక్తి - చిన్నమండెం(రాయచోటి)

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్, వైయస్సార్ డిజిటల్ లైబ్రరీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పుట్టిస్తున్నారన్నారు. నేడు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని పేరొకన్నారు. గతంలో ఇంటి స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే వారని పేర్కొన్నారు. నేడు సచివాలయంలో ఒక అర్జీ సమర్పిస్తే చాలు వెంటనే అర్హత మేరకు పేదలకు న్యాయం చేయడం జరుగుతోందన్నారు. నేడు రూ.95 లక్షలతో అన్ని సౌకర్యాలతో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, వైయస్సార్ డీజిల్ లైబ్రరీల భవన నిర్మాణాలు చేపట్టడం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సుధా మాధురి, సర్పంచ్ అమృతమ్మ, ఎంపిటిసి తులసమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి : జెసి

ప్రజాశక్తి-రాయచోటి

జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అశ్రద్ధ చూపరాదని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో జెసి, డిఆర్ఒ సత్యనారాయణలు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. అర్జీలపై క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలి. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. మదనపల్లి మండలం పొన్నేటి పాలెం గ్రామీణ ప్రాంతానికి చెందిన జె.చిన్నప్ప తన కాలుకు ఇన్‌స్పెక్షన్ సోకడంతో మోకాలి పైభాగం వరకు తొలగించారని, మూడు చక్రాల స్కూటర్, పింఛను మంజూరు చేయాలని కోరారు. రాజంపేట మండలంలోని ఇసుకపల్లె దళితవాడకు చెందిన ఎస్.శంకరయ్య తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. రామసముద్రం మండలంలోని ఉళ్లపాడుకు చెందిన బి.ఝాన్సీ లక్ష్మి ఎపి రెసిడెన్షియల్ గర్ల్స్ హాస్టల్‌లో ఈ ఏడాది జూన్ నుంచి పనిచేస్తున్నానని జీతం రాలేదని కోరారు. మంజూరుకు చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ఎన్‌హెచ్-440 పనులకు మోక్షమేదీ?

ఎన్‌హెచ్-440 రహదారి నిర్మాణ పనుల్లో కదలిక కనిపించడంలేదు. ఏడాదిన్నర కిందట ఎస్ఆర్‌కె కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టు సంస్థ అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నుంచి కడప జిల్లాలోని వేంపల్లి మండలం గండి వరకు 51 కిలోమీటర్ల మేర రెండు లేన్ల రహదారి నిర్మాణ పనుల కాంట్రాక్టును దక్కించుకుంది. ప్రారంభ దశలో 25 శాతం మేరకు నిర్మాణ పనుల్ని చేపట్టింది. మూడు నెలల అనంతరం జాతీయ రహదారి నిర్మాణ పనుల్ని వదిలేసింది. దీనిపై ఎన్‌హెచ్ ఇంజినీరింగ్ యంత్రాంగం పలుమార్లు ప్రయత్నిం చినప్పటికీ అందుబాటులోకి రాకపోవడంతో టెర్మినేషన్ నోటీసులు జారీ చేసే ప్రయత్నాల్లో నిమగ్నమైనట్లు తెలుస్తోంది.

- ఏడాదిన్నర నుంచి 25 శాతం పనులే
- 9 నెలలుగా అందుబాటులో లేని గుత్తేదారు
- టెర్మినేషన్ నోటీసులతో ఎన్‌హెచ్ యంత్రాంగం


వేంపల్లి-చక్రాయపేట మధ్య ఆగిపోయిన రోడ్డు పనులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎన్‌హెచ్-440 రెండు లేన్ల రహదారి నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది. 2022 మేలో ఎన్‌హెచ్ ఇంజినీరింగ్ యంత్రాంగం నిర్వహించిన రూ.270 కోట్ల టెండరును కర్నాటకకు చెందిన ఎస్ఆర్‌కె కాంట్రాక్టు సంస్థ దక్కించుకుంది. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నుంచి కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం గండి క్షేత్రం వరకు 51 కిలోమీటర్ల రెండు లేన్ల జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్టు పనుల్ని చేపట్టాల్సి ఉంది. ప్రారంభ సమయంలో కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండల కేంద్రానికి సమీపంలోని గండి క్షేత్రం నుంచి చక్రాయపేట మండలంలోని సురభి గ్రామం వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర రూ.50 కోట్ల విలువ కలిగిన పనుల్ని చేపట్టింది. 25 శాతం పనుల్ని వేగవంతంగా చేపట్టింది. తొమ్మిది నెలల కిందట కాంట్రాక్టర్ మృతి చెందడంతో కాంట్రాక్టు సంస్థ నిర్మాణ పనుల్ని గాలికొదిలేసింది. 2022 మే నుంచి నేటి వరకు సుమారు 17 నెలల వ్యవధిలో 50 శాతం పనుల్ని పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. అంగుళం కూడా కదలని నేపథ్యం విమర్శలకు ఆస్కారాన్ని కలిగించింది. దీనిపై ఎన్‌హెచ్ ఇంజినీరింగ్ యంత్రాంగం పలుమార్లు ఫోన్ ద్వారా కలిసేందుకు ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. తొమ్మిది నెలలుగా గుత్తేదారు సంస్థ నుంచి ఎటువంటి స్పందన కనిపించడం లేదు. ఎన్‌హెచ్ ఇంజినీరింగ్ యంత్రాంగం టెర్మినేషన్ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. దీనిపై గుత్తేదారు స్పందించకపోతే కాంట్రాక్టును రద్దు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. గుత్తేదారులో కదలిక వస్తే జాతీయ రహదారి నిర్మాణ పనుల్ని వేగవంతంగా పూర్తి చేయడమా, లేనిపక్షంలో ఉపగుత్తేదారుకు కాంట్రాక్టును అప్పగించి పనులు పూర్తి చేయించడమా అనే ప్రత్యామ్నాయ ఆలోచనల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా 2024 మే నాటికి జాతీయ రహదారి పనుల్ని పూర్తి చేయడం సందేహాలకు తావిస్తోంది. దీనిపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయభాస్కర్‌రెడ్డిని సంప్రదించగా టెర్మినేషన్ నోటీసులు జారీ చేసే ఆలోచనల్లో ఉన్న మాట వాస్తవమేనని తెలిపారు. నిర్దేశిత గడువులోపు రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారి పనుల్ని పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగు తున్నామని పేర్కొన్నారు.

ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ చేపట్టాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎంసెట్ రాసిన విద్యార్థులకు వెంటనే మూడో కౌన్సెలింగ్ చేపట్టాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎఒకు వినతి పత్రం పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడకుండా నివారించాలన్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్ ఎగవేతకే స్పాట్ అడ్మిషన్ల నాటకం ప్రభుత్వం ఆడుతుందని ఆరోపించారు. ప్రతి ఏటా పద్ధతి ప్రకారం జరిగే ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ ప్రభుత్వం రద్దు చేయడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చి మరీ మోసగించారని పేర్కొన్నారు. కౌన్సెలింగ్ చేపట్టాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సాయి ప్రసాద్, కార్యనిర్వహ కార్యదర్శి శ్రీను, నాయకులు సునీల్, నవీన్, కిరణ్, చంద్ర పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-చిన్నమండెం(రాయచోటి)

మండలంలోని దేవగుడిపల్లె, జల్లావాండ్లపలెలలో శ్రీమండెం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి సోమవారం రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్లావాండ్లపల్లెలో శ్రీమండెం లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి భూమి పూజ చేయడం అదృష్టమన్నారు. ఎంతో పురాతన కాలం నాటి దేవస్థానం త్వరలో అన్ని హంగులతో చక్కగా నిర్మిస్తారన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.25 కోట్లు మంజూరు చేశారన్నారు. ప్రస్తుతం ఆలయానికి చుట్టుపక్కల ప్రజలందరూ వస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి ముందు అర్చక స్వాములు ముఖ్య అతిథులకు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి చెంతకు తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధా మాధురి, సర్పంచ్ అమృతమ్మ, ఎంపీటీసీ తులసమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కక్షపూరిత రాజకీయాలు తగవు : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : కక్షపూరిత రాజకీయాలు ముఖ్యమంత్రి జగన్‌కు తగవని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. కక్షపూరిత రాజకీయాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ తన విధానాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.రఫీ, ఉపాధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించిన నాయకుడు చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో వైసిపిని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్, మైనారిటీ నాయకులు దాదాపీర్‌ఖాన్, బావాజాన్, సికిందర్, తౌఫిక్, శివకృష్ణ పాల్గొన్నారు.

కీలక నిర్ణయాలకు ఆమోదం

ప్రజాశక్తి- కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం అకడమిక్ సేనేట్ స్టాండింగ్ కమిటీతో విసి ఆచార్య చింతా సుధాకర్ తన ఛాంబర్‌లో సోమవారం భేటీ అయ్యారు. త్వరలో ప్రకటన వెలువడనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ నోటిఫికేషన్‌లో పోస్టుల రోస్టర్, స్పెషలైజేషన్, పోస్టులకు కావలసిన అర్హతలు చర్చించి సేనేట్ అనుమతితో ఆమోదం తెలిపారు. విశ్వవిద్యాలయం ఈ విద్యా సంవత్సరం నుంచి దూరవిద్య కోర్సులు అమలు చేసేందుకు సేనెట్ ఆమోదం తెలిపింది. ఎంబీఏ, ఎంసీఏ ల నిర్వహణకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అకడమిక్ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. నూతన విద్యా సంవత్సరం కోర్సులు, సిలబస్ అమలు తదితర అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాల అమలుకు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో వైవీయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రఘునాథ్ రెడ్డి, ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, డిడిఇ సంచాలకులు ఆచార్య కె.కృష్ణారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, డీన్‌లు, ఆచార్య ఏజీ దాము, ఆచార్య టి శ్రీనివాస్, ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి, ఆచార్య రమణయ్య, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సంచాలకులు ఆచార్య చంద్ర ఓబుల రెడ్డి, సిడిసి డీన్ రఘుబాబు, ఐక్యుఎసీ సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యంశర్మ పాల్గొన్నారు.

'కలెక్టర్ బంగ్లాను త్వరగా నిర్మించండి'


కలెక్టర్ బంగ్లా భూమిపూజలో ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

అన్నమయ్య జిల్లాకు శాశ్వత కలెక్టర్ బంగ్లా నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వెనుక వైపున ఉన్న స్థలంలో కలెక్టర్ బంగ్లా నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కలెక్టర్ బంగాళాకు సంబంధించిన ప్లాన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు శాశ్వత బంగాళా, క్యాంప్ ఆఫీసులు ఎంతో అవసరమని, నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో కూడిన బంగ్లా నిర్మాణానికి సిద్ధమని, భావితరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులను చేపట్టామని, త్వరగా పూర్తిచేసేందుకు అధికారులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటిలో జిల్లా కలెక్టర్‌కు శాశ్వత బంగాళా నిర్మాణానికి అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాశ్వత బంగాళా నిర్మాణానికి కలెక్టర్ గిరీష ఎంతో చొరవ తీసుకున్నారని అభినందించారు. జడ్‌పి చైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ గిరీష చొరవతో శాశ్వత బంగాళా నిర్మాణం జరుగుతోందని, నిర్మాణాలను త్వరగా పూర్తి చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సహదేవరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్‌మోహన్ రాజును అధిష్టానం నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఈ మేరకు చమర్తిని నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. చమర్తి ఆది నుంచి పార్టీకోసం పనిచేస్తూ ఒడిదుడుకులు అధిగమించి నియోజకవర్గ స్థాయిలో విస్తృత స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్యాడర్‌కు అండగా నిలబడుతూ వచ్చారు. పార్టీని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుంటూ అహర్నిశలు కృషి చేస్తూ మొక్కవోని దీక్షతో విధేయుడిగా పేరుగాంచిన చమర్తికి నేటికైనా అధిష్టానం గుర్తింపునిచ్చి గౌరవించినందుకు ఆయన అనుచరులు, వర్గీయులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. చమర్తికి అసెంబ్లీ స్థానాన్ని కేటాయిస్తే నియోజకవర్గంలో పసుపు జెండా పాతే స్తారని అభిమానులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై విశ్వాసముంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, అచ్చెన్నాయుడు, తనకు అండగా నిలబడిన శ్రేయోభి లాషులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. పదవి మరింత బాధ్యతను పెంచిందని, జిల్లా స్థాయిలో అన్ని వర్గాల వారిని కలుపుకుని పార్టీ బలోపేతం చేస్తూ 2024 ఎన్నికలే లక్ష్యంగా కృషి చేస్తూ నారా చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు శక్తి వంచన లేకుండా సైనికుడిలా పోరాడి కృషి చేస్తానని పేర్కొన్నారు.


చమర్తి జగన్ మోహన్‌రాజు

అక్రమ కేసులకు భయపడం : 'నల్లారి'

ప్రజాశక్తి-పీలేరు

టిడిపి శ్రేణులపై అక్రమకేసులు నమోదు చేయడం, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ శ్రేణులతో సమావేశమయ్యారు. చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల విధ్వంసం యుద్ధభేరి పేరిట చేపట్టిన కార్యక్రమంలో అంగళ్లు ఘటనలో వైసిపి అల్లరిమూకలు రాళ్లు విసిరి తిరిగి టిడిపి నాయకులు కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. పీలేరు నియోజకవర్గం ఆరు మండలాల టిడిపి నేతలు 126 మందికి న్యాయస్థానం ముందస్తు కండీషన్ బెయిల్ మంజూరు చేయడంతో వారు పీలేరు పోలీస్ స్టేషనుకు వచ్చి సంతకాలు చేశారని పేర్కొన్నారు. అంగళ్లు అల్లర్ల ఘటనలో పాల్గొనక పోయినా కావాలనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడి, జగన్‌కు ఇక ఆర్నెల్లు పోతే అధికారం ఉంటుందో ఊడుతుందో అన్న భయం పట్టుకుందని, అందుకే అక్రమకేసులు పెట్టి ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. కనీసం ఈకేసులో ఫిర్యాదు దారులుతో సహా ఆయన అనుచరులకు ఎలాంటి గాయాలు కాకున్నా అధికార బలంతో విచ్చలవిడిగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న వైసిపి నాయకులకు ప్రజలే బుద్ధిచెప్పేరోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, కేసులు, జైలు, బెయిలు రాష్ట్రంలో జగన్మోహన్ ప్రభుత్వంలో అలవాటుగా మారిందని ఇంతకు మించి రాష్ట్రంలో ఇంకేమిలేదని దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇలాంటి అసమర్థత పాలన చూడలేదని, 73 ఏళ్ల వయస్సులో ఉన్న టిడిపి అదినేతపై కేసులు నమోదు చేయడం ఇంతకంటే దారుణం మరొకటి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నమ్ముకున్న నీతి, నిజాయితీ ఆయన్ను రక్షణ కవచంలా కాపాడు తాయని, రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి, హిట్లర్ లాంటి నియంతలే పోయారు ఎవ్వరూ శాశ్వతంకాదు మనం ప్రజలకు ఎం చేసాం అనేది శ్యాశ్వతమన్నారు. మీరు పెట్టిన సంక్షేమాలు పథకాలపై మీకు మీ ప్రభుత్వానికి నమ్మకముంటే అనవసరంగా అక్రమకేసులు పెట్టి వేధించడం దేనికని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో నియంత పరిపాలనపై ధర్మ పోరాటానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలనేది లక్ష్యంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న శివప్రసాద్

గణిత ప్రజ్ఞాధారణ ఓ అద్భుతం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరులోని సిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో చిత్తూరు జిల్లా బంగారు పాలెం, మంగళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు లహరి, రేవతి, హేమ, పునీత్ సాయి ప్రదర్శించిన గణిత ప్రజ్ఞాధారణ కార్యక్రమం అందరిని అబ్బురపరిచింది. ఆ నలుగురు విద్యార్థులకు ఎవరైనా 1 నుంచి 100 వరకు సీరియల్‌గా ఏదైనా సంఖ్య చెబితే విని బోర్డును సైతం చూడకుండా తిరిగి చెప్పగలగడం గణిత ప్రజ్ఞాధారణ కార్యక్రమ విశేషం. సిఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సంధించిన అంకెల గారిడీని, కేవలం ఉన్నత పాఠశాల విద్యార్థులైన లహరి, రేవతి, హేమ, పునీత్ సాయి చెడించడం అందరినీ సంభ్రమాశ్చర్యానికి గురి చేసింది. ఈ సందరరేగా వారిని తీర్చిదిద్దిన గణిత ఉపాధ్యాయుడు గణితావధాని ఎపి మాస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అరుణ శివప్రసాద్ మాట్లాడుతూ సాధారణంగా గణితంపై విద్యార్థులకు ఉండే భయాన్ని పోగొట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సాధన చేస్తే గణితంపై పట్టు సాధించవచ్చని, గణితంలో పట్టు సాధిస్తే ఇతర సబ్జెక్టులలో కూడా విశేషంగా రాణించవచ్చని పేర్కొన్నారు. అనంతరం ఆయనతో పాటు ప్రజ్ఞాధారణ చేసిన విద్యార్థులను సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ లావణ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అన్నమయ్య డాబ్ సభ్యుడు బోధిషావలి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు పేదలందరూ అర్హులే

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వం ఇస్తూన్న జగనన్న ఇళ్లకు పేదలందరూ అర్హులేనని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పీలేరు ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నివేశ స్థలాలను కేటాయిస్తున్నామన్నారు. పీలేరు మండల పరిధిలో ఇప్పటికే 12,240 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశామని, మిగిలిన మరో 3,500 మంది లబ్ధిదారులకు త్వరలో జగనన్న ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. పీలేరు నియోజకవర్గం మొత్తం 34 వేల జగనన్న ఇళ్లకు పట్టాలు ఇస్తున్నట్లు తెలియజేశారు. పీలేరులో నిర్మాణం పనులు పూర్తిచేసుకోనున్న 100 పడకల ఆసుపత్రి భవనం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా పీలేరుకు తాగునీరు అందించడం కోసం నిర్దేశించిన వాటర్ గ్రిడ్ పథకం టెండర్లు పూర్తయ్యాయని ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయని, దీని ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందివ్వడం జరుగుతుందని తెలియజేశారు. వాటర్ గ్రిడ్ పనుల కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమానంగా నిధులు కేటాయించాయన్నారు. సమావేశంలో జెసి ఫర్హాన్ అహ్మద్‌ఖాన్, ఆర్‌డిఒ రంగస్వామి, తహశీల్దారు ధనుంజయులు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, హౌసింగ్ డిఇఇ గోపాల్ నాయక్, ఇతర శాఖల అధికారులు, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్ రెడ్డి, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్ కారపాకుల భాస్కర్ నాయుడు, జడ్‌పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి, ఎంపిపి కంభం సతీష్ కుమార్ రెడ్డి, దండు జగన్మోహన్ రెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎండి షఫీ, ఎఎంసి చైర్మన్ ఎల్లయ్య, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, మాజీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - రాయచోటి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాధవరం-2 వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్, గ్రామ సచివాలయం భవనంలో నిర్వహిం చనున్నట్లు యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, మాధవరం-2 వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ సిహెచ్ఒ షేక్ షహనాజ్, ఎఎన్ఎంలు బి.శ్రీవిద్య, ఎస్.గీతాంజలీలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో 7 రకాల ఉచిత పరీక్షలు, అవసరమైన 105 రకాల మందులు, మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు.



ద్విచక్ర వాహనదారులకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

ప్రజాశక్తి-రామాపురం

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మండలంలోని బండపల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. మండలంలో ఎక్కువ భాగం జాతీయ రహదారులు ఉండడంతో అధిక సంఖ్యలో వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని వాహనానికి సంబంధించిన ఆర్‌సి లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని వాహనదారులను కోరారు. ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, ప్రతి ఒక్కరూ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. **పీలేరు:** వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో మనసును ప్రశాంతంగా ఉంచుకుంటే ప్రమాదాలు నివారించడం సాధ్యమని పీలేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయకుమారి తెలిపారు. సోమవారం స్థానిక ఎంవిఐ కార్యాలయంలో ద్విచక్ర, ఆటో, ట్రాన్స్పోర్ట్ వాహనదారులకు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడికీ ఓ కుటుంబం ఉందని, ఆ కుటుంబం వారిపై ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకుని, వాహనాలు వేగాన్ని నియంత్రించుకుంటూ నడపాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఇ-చలానాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులకు ఇబ్బంది కలిగించే పోలీసు ఇ-చలానాలు రద్దు చేసి ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శు సలీంబాషా, వేణుగోపాల్ రెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది..ఈ సందర్భంగా సలీం బాషా,వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరుతూ చేపడతామన్న ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత ఉద్యమాలపై ఉక్కుపాదం మోపడం సరికాదన్నారు. ఈనెల 18న మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో ఆటో వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.యూనియన్ నాయకులు గణేష్ కుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

నేడు పీలేరులో ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-కలకడ

ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను పీలేరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కలకడ ట్రాన్స్‌కో ఎఇ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో ఉన్న విద్యుత్ కార్యాలయంలో పీలేరు డివిజన్ పరిధిలో ఉన్న పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కలకడ, గుర్రంకొండ, కె.వి.పల్లి ,చిన్న గొట్టిగల్లు, ఎర్రవారిపాలెం మండలాలకు చెందిన విద్యుత్ అధికారులు హాజరు కావాలన్నారు.

అధికార లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

ప్రజాశక్తి-గాలివీడు

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ పసుపులేటి మల్లికార్జున (35) తిరుపతిలోని ఓ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సొంత గ్రామమైన అరవీడు పంచాయతీలోని ఎల్లంపల్లికి తీసువచ్చారు. రాయచోటి అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి, సిఐ వరప్రసాద్, ఎస్ఐ వెంకటశివ కుమార్ ఇనాయతుల్లా, మహమ్మద్‌రఫీ సందర్శించి నివాళి అర్పించారు. మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ టిటిడి మెంబర్ ప్రసాద్‌బాబులు కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. మల్లికార్జున భౌతికకాయానికి పోలీసులు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

గట్టు విఆర్‌ఒగా రాంప్రసాద్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కొత్తకోట మండలం గట్టు విఆర్‌ఒగా రాంప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గట్టు విఆర్‌ఒ పనిచేస్తున్న శివకుమార్‌స్వామి గుండెపోటుతో మృతి చెందారు.. ఆయన స్థానంలో వాల్మీకిపురం విఆర్‌ఒగా పనిచేస్తున్న రాంప్రసాద్‌ను గట్టు విఆర్‌ఒగా నియామస్తూ రెవెన్యూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ ప్రజలు, రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

జూనియర్ అసిస్టెంట్‌గా ఖలీద్‌బాషా

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా ఖలీద్‌బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. మదనపల్లి పట్టణానికి చెందిన ఖలీద్ బాషా ఫస్ట్ పోస్టింగ్ బి.కొత్తకోటకు నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రఫీక్‌అహ్మద్‌ను కలిసి రిపోర్ట్ సబ్మిట్ చేసి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఖలీద్‌బాషా మాట్లాడుతూ తన మొదటి పోస్టింగ్ బి.కొత్తకోట మండలంలో తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మండలంలోని ప్రజలు,రైతులకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

దసరాకి ఊరెళ్లేవారు జాగ్రత్త : ఎస్ఐ

ప్రజాశక్తి-పుల్లంపేట



మాట్లాడుతున్న ఎస్ఐ రఘురాం

దసరా పండుగ సంద ర్భంగా ఊర్లకు వెళ్లేవారు జాగ్ర త్తలు పాటిం చాలని ఎస్ఐ రఘురాం తెలి పారు. ఇళ్లకు తాళాలు వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా దొంగలు కాపు కాచే అవకా శం ఉందన్నారు. దొంగతనానికి అవ కాశం లేకుండా ముందుగానే బంగారు, డబ్బు, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్‌లోగాని, ఏ విధంగానైనా సరే భద్రపరుచుకోవాలని సూచిం చారు. పండుగ సందర్భంగా ఎక్కడైనా కోడిపందాలు, జూదం, పేకాట నిర్వ హిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ప్రయాణాల్లో అతివేగం ప్రమాదానికి దారి తీస్తుం దన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెంట్ తప్పక వినియో గించాలని తెలిపారు. ఒక్క క్షణం ఆలోచించి నెమ్మదిస్తే డ్రైవింగ్ చేయాలని సూచించారు.

చంద్రకిషోర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఉద్యోగి పసుపులేటి చంద్ర కిషోర్ కుటుంబాన్ని ఆదుకుంటామని విశ్వవిద్యాలయ విసి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. వై వీయూ లోని పరిపాలన భవనం ప్రాంగణంలో చంద్ర కిషోర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, పరిపాలకులు, బోధన, బోధనేతర సిబ్బంది నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఉద్యోగి అంటే విధుల్లో చంద్రకిశోర్ లా ఉండాలని తెలిపారు. అతని పనితీరు ఆదర్శమని కొనియాడారు. ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి, పూర్వపు రిజిస్ట్రార్ ఆచార్య విజయ రాఘవ ప్రసాద్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి ,ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ చంద్ర కిషోర్ చిన్న వయసులోనే మనందరి నుంచి దూరం కావడం బాధాకరమన్నారు. విధుల్లో బాధ్యతగా ఉంటూ అందరి మనన్ని అందుకున్నారని గుర్తుకు తెచ్చారు. బోధ నేతల సిబ్బంది మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు బోధనేటర్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-వీరబల్లి

బాల్యవివాహాలు చట్టరీత్యా నేమని ఎంపిడిఒ మల్లీశ్వరి పేర్కొన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్యలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాల్య వివాహాలు వల్ల ఎన్నో కుటుంబాలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని, సంఘాల సమావేశాల్లో చర్చించాలని చెప్పారు. డాక్టర్ వినయ్‌బాబు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల గర్భిణులు, కాన్పు సమ యంలో మరణాలు సంభవించడం జరుగుతుందన్నారు. హెడ్ కానిస్టేబుల్ పి.ఆర్.వి.రాజు మాట్లాడుతూ బాల్యవి వాహాలు చట్ట రీత్యా నేరమని అలా జరిగితే రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమాన ఉంటుందన్నారు. అనంతరం అంగ న్వాడీ కార్యకర్తలు, మహిళలు ర్యాలీగా బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు ప్రతిజ్ఞ చేశారు. ఎపియం మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మండలంలోని స్వయం సహాయక సంఘ సభ్యులచే ప్రత్యేక యాప్ ద్వారా ప్రతిజ్ఞపూనినట్లు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు ఆఫీస్ సిబ్బంది, క్రిష్ణయ్య, శుభద్రమ్మ, వెంకటలక్ష్మి, నాగేంద్ర, కుల్లాయప్ప, మరియమ్మ, విఒఎలు ప్రభాకర్, తులసి, కవిత, సంఘాల సభ్యులు పాల్గొన్నారు. **కలకడ:** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహిం చిన నిర్వహించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని దానికి సంబంధించి చట్టాలు ఉన్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాల్యవివాహాలను ఎవరైనా నిర్వహిస్తే స్థానిక అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు తమ దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం రమేష్, హెడ్‌కానిస్టేబుల్ హరిబాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్, మహిళలు పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండలంలోని జరుగుతున్నటువంటి బాల్య వివాహాలను దూరంగా ఉండాలని ఎంపిడిఒ రామచంద్ర తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు వివాహం చేయా లన్నారు. బాలవివాహాలు చేస్తే చట్టపరమైన



సుండుపల్లి :బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ రామచంద్ర

తీసుకుంటామని అన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంఇఒ రవీంద్రనాయక్ మాట్లాడుతూ ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేసి వారి జీవితాలను దుర్భరంగా మార్చవద్దని సూచించారు. సిడిపిఒ సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వం బాల్యవివాహాలపై దృష్టి పెట్టిందన్నారు.**రామాపురం :** బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలిస్తామని వెలుగు ఎపిఎం యువసేన అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థల వారి సౌజన్యముతో స్థానిక వెలుగు సిబ్బంది వెలుగు డ్వాక్రా మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక వెలుగు కార్యాలయము నుంచి మూడు రోడ్ల కూడలి మీదుగా రామపురం పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు సిసిలు నాగభూషణ్ రెడ్డి, ఆదినారాయణ, ప్రసాద్, నరసింహులు, నాగరాజు, యానిమేటర్లు విజయ్, వరలక్ష్మి, శంకర్ నాయక్. వెంకటసుబ్బయ్య. సుబ్బరామయ్య. డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** గ్రామాలలో మైనర్ బాలికలను చదివించకుండా వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి ఎసఐ మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. మండల సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండనంతవరకు వివాహాలు చేయకూడదని చట్టరీత్య నేరమని ఆయన అన్నారు. కార్యక్రమంలో వెలుగు సిసిలు చంద్రమోహన్‌రెడ్డి, బాబు, రాజన్న, బాలగురవయ్య, శ్రీనివాసులు, విఒఎలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.**తంబళ్లపల్లి:** బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్ఆర్ క్రాంతిపథం సిసిలు బద్రి, భవాని శంకర్‌లు కోరారు. శ్రీశక్తి భవన్‌లో సంఘమిత్ర, విఒలతో లీడర్లతో సమావేశం జరిగింది. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. చిన్నవయసులో బాలికలకు వివాహం చేసి వారి జీవితాలను నాశనం చేయవద్దన్నారు. చక్కగా చదివించి ప్రయోజకులను చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిసిలు తులసి, ఆదిలక్ష్మి, హసీనా బేగం, సంఘమిత్రలు ,వివో లీడర్ లు పాల్గొన్నారు.



వీరబల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం




కలికిరి : జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆగామొహిద్దీన్

ప్రజాశక్తి-కలికిరి

ప్రజారోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ ఆగామొహిద్దీన్ అన్నారు. సోమవారం కలికిరి మండలం పల్లవోలు గ్రామం గడి నందు సర్పంచ్ బిబి ఆయిషా ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె ఎస్ ఆగమయుద్దిన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక నిధులు వెచ్చిస్తూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తు ప్రజలు అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి కాకర్ల పద్మజా లోకవర్ధన్, ఎంపిడిఒ గంగయ్య, మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డిరాము, పల్లవోలు మాజీ సర్పంచ్ ఎం.వెంకటరమణారెడ్డి, జునేద్‌అహ్మద్. బిలాల్‌అహ్మద్, కెఎస్ జకీయుద్దీన్, కెఎస్ జియావుద్దీన్ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మునిసిపల్ పరిధి లోని 7, 8,9 వార్డుల్లోని ప్రజలకు పురపాలక కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట వైద్య సేవలు అందించి ఉచిత మందులు అందిం చారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ ఎం.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అందరికి ఆరో గ్యం అందించాలనే లక్ష్యంలో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. రెండు విడతలుగా మంగళ శుక్రవారాలలో ఈ కార్యక్రమం జరుగు తుందని తెలిపారు. ప్రభుత్వసేవలు ప్రజలకు అందించే దశలో పలు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉచిత నేత్ర పరీక్షలు, జ్వరం, తలనొప్పి, రక్తపోటు, మధుమేహం, తదితర రకాల పరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచిత మందులు, జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో వార్డు సచివాలయ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్ల బృందం తోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రభుత్వ వైద్యులు, ఎఎన్ఎంలు, సహాయకులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** జగనన్న ఆరోగ్య సురక్ష ఓ బృహత్తర కార్యక్రమ మని నాలుగవ సచివాలయ కన్వీనర్లు కంచి కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, సిఆర్. చిన్నకృష్ణ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని నాలుగవ సచివాల యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. **రామా పురం :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. మండలం లోని చిట్లూరు సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు. సిఎం జగన్ తన తండ్రి ఆశయా లను కొనసాగిస్తూ, ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పటిష్ఠం చేయడంతో పాటు విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని తీసుకు వచ్చారన్నారు. 108,104 సేవలను మరింత విస్తృతం చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ హైదరవల్లి, వైద్యాధికారి వినోద్ కుమార్, సర్పంచ్ రామంజి, ఉపసర్పంచ్ మురళీ మోహన్‌రెడ్డి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శివశంకర్, మాజీ ఎంపిటిసి హరి నాథ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఆదిరెడ్డి, పాల్గొన్నారు. **నందలూరు :** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి మేడా విజయ భాస్కం రెడ్డి అన్నారు. మండల పరిధిలోని టంగు టూరు జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ మైనుద్దీన్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తు న్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సృజన, జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసయ్య, షావల్లి,మంచా మురహరి, పెంచల య్య, వాలం టీర్లు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు. **గాలివీడు :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైస్‌ఎంపిపి-1 మిట్టపల్లి యధు భూషరెడ్డి పేర్కొన్నారు. పందికుంట హెల్త్ క్లీనిక్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి2 గాలి శ్రీనివాసులు, ఎంపిడిఒ శేఖర్‌నాయక్, ఎంపిటిసి ముత్యాలమ్మ, నూలివీడు సర్పంచ్ ఉమాపతిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని తిప్పాయపల్లె గ్రామ సచివాలయంలో ముద్దా బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.జగనన్న సురక్ష పేదలకు వరంలాంటిదన్నారు. ప్రతి ఒక్కరూ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులురోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. కార్య క్రమంలో జడ్‌టిసి రామనాథం, తహశీల్దార్ నరసింహ కుమార్, ఎంపిడిఒ, రఘురాం, డిప్యూటీ డిఎం హెచ్ఒ సానేశేఖర్, ఎఎస్ఐ సుబ్బరా యుడు, మండల వ్యవసాయశాఖ అధికారి కృష్ణచైతన్య, విజయ్ కుమారెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.



నందలూరు : అంగన్వాడీ కార్యకర్తలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఎంపిపి



మల్లయ్యకొండ సందర్శనలో భక్తులు

మల్లయ్య కొండపై భక్తుల సందడి

తంబళ్లపల్లి : మండల సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. భక్తులకు పూజారి ఈశ్వరప్ప మల్లికార్జునలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలను నిర్వహించారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరమ్మగుడి, వెలుగు మల్లమ్మ, ఆంజనేయస్వామి, గణపతి ఆలయనిర్మాణ పనులు ఈనెల 25న ఏకాదశి రోజు ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందన్నారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు


ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో వైభవంగా జరుగుతున్నాయి. రెండవరోజు పార్వతిదేవి అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గ్రామ పురోహితులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆలయ అర్చకులు చెరుకుముడి మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తివాచనం, కలసిస్తాపన, పంచామృతాభిషేకం, సప్తశతి పారాయణం, నిర్వహించారు. సాయంత్రం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సహస్రనామ కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మూడవరోజు మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి గజలక్ష్మి దేవి అలంకారంలో దర్శనమిస్తోందన్నారు.

హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్..పశ్చిమగోదావరి

ప్రజాశక్తి-కడప

మూడు రోజులుగా జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కడపలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు సోమవారం ముగిసాయి. రాష్ట్రస్థాయి పోటీలలో సీనియర్ మహిళల విభాగంలో విజేతగా వెస్ట్ గోదావరి జట్టు నిలిచింది. బాలుర విభాగంలో కూడా విజేతగా వెస్ట్ గోదావరి జట్టు నిలిచింది. మహిళల విభాగంలో రెండవ స్థానంలో కృష్ణ జట్టు, మూడవ స్థానంలో కడప, విజయనగరం జట్లు నిలిచాయి. బాలుర విభాగంలో రెండవ స్థానంలో చిత్తూరు జట్టు, మూడవ స్థానంలో విజయనగరం జట్టు నిలిచాయి. సీనియర్ మహిళల విభాగంలో కడప మహిళల జట్టు మూడవ స్థానంలో నిలిచింది. సీనియర్ మహిళల విభాగంలో బెస్ట్ ప్లేయర్ గా కడప జట్టుకు చెందిన పల్లవి నిలిచింది. సాయంత్రం నిర్వహించిన ముగింపు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, టోర్నమెంట్ స్పాన్సర్స్ కంచి గోపికృష్ణ, కంచి సురేంద్ర, జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ కె. చిన్నపరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వి. శివప్రసాద్ లు విజేత జట్లకు కప్పు, ట్రోఫీలను బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సింధూరి, కోశాధికారి బాబర్, జాయింట్ సెక్రటరీ బసిరెడ్డి, క్రీడాకారులు, కోచ్ లు, మేనేజర్లు, అబ్జర్వర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీ సిబ్బంది

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిడిపిఒ పద్మావతి పేర్కొన్నారు. చేతులు శుభ్రం చేసుకునే దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పెట్రోల్ బంకు వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో చేతులు శుభ్రం చేసుకునే విధానంపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం తినే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని చుట్టుపక్కల పరిసరాలు కూడా ఉంచుకోవాలన్నారు. ఇంటి ముందు నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత స్నానం చేయాలన్నారు. పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరమవుతాయని అన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు హైమావతి, తులసమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, సుకుమారి రేష్మ, షబానా పిల్లలు పాల్గొన్నారు.

కంటి పరీక్షలకు 30 మంది అర్హులు

ప్రజాశక్తి-రామపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం శ్రీసాయి నర్సింగ్‌హోమ్, డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటిపరీక్షలకు 18 మంది అర్హులయ్యారని కంటి వైద్య నిపుణులు సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం నుంచి 12 గంటల వరకు 30 మంది కంటి పరీక్షలు చేయించుకోగా అందులో 30 మంది కంటి పరీక్షలకు అర్హులు అయ్యారని తెలిపారు. శుక్లంగలవారికి ఐఒఎల్ మధురై కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారని తెలిపారు. శుక్రవారం ప్యాకో పద్ధతిలో లేజర్ ఆపరేషన్లు చేయబడునని అన్నారు. కంటిపోర టేలియజియం తొలగింపు ఆపరేషన్ చేయబడునని అన్నారు. కార్యక్రమంలో సాయినర్సింగ్ హోమ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్‌బికెలో ఎరువులను పరిశీలిస్తున్న చంద్రనాయక్

ఆర్‌బికెలో జెడి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండల కేంద్రంలోని ఆర్‌బికె కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయిక్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు ఎంత ఎరువుల వచ్చాయి వాటి వివరాలు, ఇ క్రాప్ నమోదు వివరాలు, ఇకెవైసి నమోదు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపంట సాగు చేసిన రైతులు ప్రతిఒక్కరూ పంట నమోదుచేసుకోవాలని సూచించారు. వారికి మాత్రమే ప్రభుత్వం నుండి వచ్చే నష్ట పరిహారం అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సుగుణ పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసిల అభివృద్ధే లక్ష్యం

-బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు

ప్రజాశక్తి-రాయచోటి

ఎస్‌సి,ఎస్‌టి, బిసి మైనార్టీలను రాజకీయం గా,సామాజికంగా అభివృద్ధి చేయడమే బహుజనసేన లక్ష్యమని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు పేర్కొన్నారు. సోమవారం అయన పట్టణంలోని ప్రీతం రెసిడెన్సీలో మీడియాతో మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బిసి కులగణన చేపట్టాలన్నారు. కులగణన చేపట్టడం వలన బీహార్ లో అత్యధిక శాతం బీసీలే ఉండడం వలన రాజకీయంగా వారికి ప్రాధాన్యత ఏర్పడిందన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాల గురించి ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు.బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్ఆర్‌సితో పాటు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశవ్యాప్తంగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా చేసిందన్నారు. దేశవ్యాప్తంగా రైతులు తిరుగుబాటు చేయడంతో చట్టాలను బిజెపి ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం రైతన్నల విజయంగా చెప్పవచ్చునన్నారు. అయినప్పటికీ చాప కింద నీరులా చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి, ఎస్‌టి, బిసిల దాడులు,దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో బిసి ఎల్ జిల్లా కార్యదర్శి జయశంకర్,రాష్ట్ర కార్యదర్శి కొండ్రుపల్లి ఆనంద్,బహుజన సేన జిల్లా వ్యవహారాల సమన్వయకర్త పల్లం నాగేంద్ర,ఎస్.టి.సెల్ జిల్లా కార్యదర్శి రూపక్ నాయక్, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీచందు

క్రైం కార్నర్



నిందితుడిని అరెస్టు చూపిస్తున్న పోలీసులు

నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

నాటు సారా స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. స్థానిక పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు.. మండలంలోని దిగుతాండ పంచాయతీ, ఎగువ తాండ సమీపంలో నాటు సారా తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారం వరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో దిగుతాండకు చెందిన కృష్ణానాయక్, దామర గుట్ట వద్ద ఐదు లీటర్ల నాటుసారా తరలిస్తున్నట్లు గమనించి అందుపులోకి తీసుకున్నామన్నారు. అతని వద్ద నుంచి నాటుసారా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐతెలిపారు. ఈదాడులలో హెడ్‌కానిస్టేబుల్ తోటహరిబాబు, రమేష్ బాబు, కానిస్టేబుల్ రమేష్, పాల్గొన్నట్లు తెలిపారు.